# ప్రగతి మెరవాలంటే.. కారు గెలవాలే..

- మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- బంగారు తెలంగాణే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం
- రైతన్నలను కండ్లలో పెట్టుకొని చూసుకుంటున్నాం
- 50 ఏండ్ల అధికారంలో కాంగ్రెస్ ఏం చేసింది?
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లో ప్రచారం



పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లిలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

శ్రీరంగాపురం, నవంబర్ 17 : నియోజకవర్గంలో జరిగిన ప్రగతిని చూసి ప్ర జలు మరోసారి ఆదరిస్తే సెగ్మెంట్‌ను మరింత అభివృద్ధి చేస్తానని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శ్రీరంగాపూర్ మండలంలో తాటిపాముల, కంభాళాపూర్ తండా, నాగరాల, నాగసానిపల్లి, వెంకటాపూర్, జానంపేట, శేరుపల్లి, శ్రీరంగాపురం తదితర గ్రా మాల్లో మంత్రి శుక్రవారం ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, రైతన్నలను కండ్లలో పెట్టుకొని చూసుకుంటున్నారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కొన్ని పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వస్తున్నారని వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. రాష్ట్రాన్ని 60ఏండ్లు పాలించి అన్ని విధాలుగా అన్యాయం చేశారని అధికారం అనుభవించి నీళ్లు నిధులు దోచుకున్నారని, మళ్లీ మాయమాటలతో ముందుకొస్తున్నారని వారిని న మ్మి ప్రజలు మోసపోకూడదని సూచించారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమాలు చేసి తెలంగాణ కోసం ప్రాణాలు లెక్క చేయకుండా పోరాడి ప్రత్యేక తె లంగాణను సాధించుకున్నామని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్లలో 60 ఏండ్ల అభివృద్ధి చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. 60ఏండ్లు పాలించి నిండా ముంచిన కాంగ్రెస్ మళ్లీ అధికారం కోసం మన ముందుకు వస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయకపోతే రాష్ట్రం 60ఏండ్లు వెనక్కి వెళ్తుందన్నారు. తెలంగాణ రా ష్ట్రంలో ఒక్కొక్క మెట్టు ఎదుగుతున్నాం ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలతో గ్రామాలు బాగుపడుతున్నాయి. ఇవన్నీ నిజమైతే తనకు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటెయాలని పిలుపునిచ్చారు. మరోసారి అధికాంలోకి వస్తే పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, పింఛన్‌ను రూ.5వేలకు పెంచుతాం, రైతు బంధు ను ఐదేండ్లల్లో రూ.16వేలకు పెంచుతామని స్పష్టం చేశారు. ప్రజలు అడిగిన పనులన్నీ చేసి చూపించాను ఇంకా గ్రామాల్లో మిగిలిపోయిన అవసరమైన పనులు తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. పనిచేసిన వారిని ప్రజలు ఆదరించి ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు వెంకటస్వామి, ఎంపీపీ గాయత్రి, సింగిల్ విండో అధ్యక్షులు జగన్నాథం నాయుడు, రైతుబంధు సమితి అధ్యక్షుడు గౌడ్‌నాయక్, సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల సమన్వయకర్త పృథ్వీరాజ్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 50ఏండ్లు అధికారమిస్తే ఏం చేశారు?
## : కాంగ్రెస్‌కు మంత్రి సూటి ప్రశ్న

పెబ్బేరు, నవంబర్ 17 : యాభై ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేశారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని సూటిగా ప్రశ్నించారు. గ్యారెంటీ లేని పార్టీ ప్రజలకు మ్యానిఫెస్టోలో ఆరు గ్యారెంటీలివ్వడం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవా రం పె బ్బేరు మండలం కంచిరావుపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలో 40ఏండ్ల పాటు పార్టీ జెం డా మోసిన పెద్దమనిషికి అసెంబ్లీ టికెట్ ఇవ్వకుం డా.. నిన్న మొన్న వచ్చి సూట్‌కేసులు మోసిన వ్యక్తికి టికెట్‌ను కట్టబెట్టడమే కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ వ్యవహారం ఆ పార్టీ అంతర్గత విషయమైనప్పటికీ ఎవరు రంగంలో ఉ న్నా బీఆర్ఎస్‌దే గెలుపని అన్నారు. అధికారంలోకి వ చ్చిన కొన్ని నెలలకే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫె యిల్ అయిందని, హామీలను అమలు చేయలేక అక్కడ ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. వనపర్తి ని యోజకవర్గ అభివృద్ధికి తాను అహర్నిశలు శ్రమ పడ్డానని, తన శ్రమ మధ్యలో ఆగిపోకూడదని అన్నారు.

కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రాంరెడ్డి, పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ రాధ, సీనియర్ నాయకులు బాలస్వామి యాదవ్, రాజశేఖర్, మజీద్, శంకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

- వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన 350 మంది నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన గాంధీనగర్‌కు చెందిన యువకులలో మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 17 : రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు కానీ హామీలను ఇస్తూ మోసం చేయడానికి వస్తున్నార ని, ప్రజలు వీటిని గమనించాలని వ్యవసాయశాఖ మం త్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లాకేంద్రంలో పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామ నాయకులు అరవింద్, రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు 50మంది, వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన 20మంది కాంగ్రెస్ నాయకులు, పట్టణంలోని గాంధీనగర్ రాజశేఖర్, రఘు ఆధ్వర్యం లో 150 బీజేపీ నాయకులు శుక్రవారం మంత్రి సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరా రు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఒక లెక్క ప్రకారం అమలు చేస్తుందని, కాం గ్రెస్ ఇస్తున్న హామీలకు లెక్క లేదు, ప్రణాళికలేదన్నారు. వారు చెప్పుతున్న హామీలకు వారి పార్టీలోని వారే నమ్మే పరిస్థితి లేక బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షిస్తులై వలసలు కడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏదైతే చెప్పుతుందో, దానికంటే ఎక్కువగానే చేస్తుందన్నారు. కర్ణాటకలో చెప్పిన ఆరు హామీలు అమలు చేయలేక వెనకి చూడలేక చస్తున్నారన్నారు. రేపటి తరానికి కా వాల్సిన సదుపాయాలను వనపర్తిలో సమకూర్చుతున్నట్లు తెలిపారు. అన్ని రకాల ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుతోపాటు ఐటీ హబ్‌లను కూడా శంకుస్థాపన చేసుకున్నామని, వాటిన్ని కూడా త్వరలోనే నిర్మాణం చేసుకోనున్నామన్నారు.

## కారెక్కిన ఏబీవీపీ నాయకులు

జిల్లా పార్టీ కార్యాలయంలో ఏబీవీపీ నాయకులు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి స మక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పెబ్బేరు మార్కెట్ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి,కౌన్సిలర్ పాకనాటి కృష్ణ, నాయకులు తిరుమల్, కృష్ణయాదవ్, మురళీసాగర్, మౌలాలీ, జోహెబ్, రవియాదవ్, అంజి, ఉమేశ్, అశోక్ , వేణు, పరమేశ్, భాస్కర్, లోకేశ్, సాగర్, భాస్కర్, పవ న్, నరేశ్, శివ, సంజు, రాఘువేంద్ర, శ్రీరామ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి 200 మంది నాయకులు

పెబ్బేరు, నవంబరు 17 : మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో పెబ్బేరుకు చెందిన రెండువందల మంది వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో బుడగ జంగాల సంఘానికి చెందిన 7,8 వార్డుల్లోని మహేశ్, పార్వతయ్యలతో పాటు వంద మంది గులాబీ కండువాలు కప్పుకున్నారు. 10వ వార్డుకు చెందిన వంద మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కోదండరాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుచ్చారెడ్డి, నాయకులు బాల్‌రాం, యాదగిరిగౌడు, రఘు, భాను, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలోని ముస్లింలతో మాట్లాడుతున్న రావుల , ప్రమోద్

# మైనార్టీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 17 : మైనార్టీల అభ్యున్నతే బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మైనార్టీలను నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డితో కలిసి రావుల శుక్రవారం ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముస్లింల కోసం రూ.3.50 కోట్లతో షాదీఖాన, రూ.30లక్షలతో ఈద్గా నిర్మాణం, విద్యార్థుల కోసం మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అభివృద్ధి ఇంకా కొనసాగాలంటే కారుగుర్తుకు ఓటు వేసి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, నందిమళ్ల అశోక్, సర్ధార్‌ఖాన్, గులాం ఖాదర్ ఖాన్, సయ్యద్ జమీల్, మహ్మద్, జహంగీర్, సమ్మద్, జోహెబ్, ఫాజల్ ఆరీఫ్, షాషా, ఖాధర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామగ్రి పంపిణీ చేపట్టాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



ఎన్నికల సామగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

వనపర్తి,నవంబర్ 17: ఎన్నికల సిబ్బందికి సామగ్రి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. చిట్యాలలోని ఏఎంసీ వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్, ఈవీఎం స్ట్రాంగ్ రూంను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి అందించే డిస్ట్రిబ్యూషన్ కిట్లను ర్యాండమైజేషన్ అధికారి చెక్ చేసి పోలింగ్ ఏజెంట్ హ్యాండ్ బుక్ , స్టేషనరి కిట్, అడ్రస్‌టాగ్స్, పోస్టర్స్, బ్యానర్స్,అన్ని రకాల ఎలక్షన్ మెటిరియల్ సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు ఏర్పాట్లు చేసి పీవో , ఏపీవోలు ఎన్నికల సిబ్బంది వచ్చినప్పుడు, రూట్లా వారీగా కౌంటర్ క్రమం పద్ధతిలో ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బందికి భోజన సదుపాయం, వాహనాల పార్కింగ్, రవాణలో ఎలాంటి ఇబ్బంది జరగకుండా రూట్‌ల వారీగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ పిలుపు..బీఆర్ఎస్ గెలుపు

- ఓయూ జేఏసీ కన్వీనర్ ఈశ్వర్



మాట్లాడుతున్న ఓయూ జేఏసీ కన్వీనర్ ఈశ్వర్

వనపర్తి, నవంబర్ 17: రాష్ట్రంలో 10ఏండ్లలో జరిగిన అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ రావాలని తెలంగాణ ప్రజానీకం కోరుకుంటుందని ఓయూ జేఏసీ కన్వీనర్ ఈశ్వర్ పే ర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే మరింత పురోగభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే ఓయూ విద్యార్థి లోకం నడుం బిగించి రాష్ట్రంలోని 33 జిల్లాలో పర్యటించి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. కొన్ని రోజుల కిందట కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓయూ విద్యార్థులు అడ్డమీది కూలిలాంట్లోని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలుపుతున్నామన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల చరిత్ర తెలియని నీచుడు, నైతిక విలువలను విస్మరించి రాజకీయాలు చేయాలకున్న రేవంత్ రెడ్డి ఖబడ్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులకు అధికార దాహం తప్పా అభివృద్ధిపై స్పష్టమైన ఆలోచన లేదన్నారు. ఉమ్మడి పాలనలో తెలంగాణపై దాడి చేసి దోచుకుంటే నేడు తెలంగాణలో కాంగ్రెస్ రూపంలో దాడి చేయడం మొదలు పెడుతుందన్నారు. యువత సరైన నిర్ణయం తీసుకొని ఈ ప్రాంత వ్యతిరేకులకు బుద్ధి చెబుతున్నారన్నారు. వలసల నిలయంగా ఉన్న వనపర్తిని మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో సస్యశ్యామలంగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వనపర్తిని విద్యాహబ్‌గా మార్చారన్నారు. ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డికి భారీ మెజార్టీ అందించాలని కోరారు. సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ నందిమళ్ల అశోక్, యూనివర్శిటీ నేతలు ప్రతాప్, రవీందర్, మల్లేశ్, సాయిరాం పాల్గొన్నారు.